130) లలిత

ప॥ ఎన్నడొకో బుద్దెరిగి యీడేరేది జంతువులు । యిన్నిటా నీమహిమలు యెదిరించి వున్నవి ॥

చ॥ కావించి నీపాదతీర్థగంగ ప్రవాహమైనది । పావనులై యిందరిని బ్రదుకమని ।
లావుగా నీప్రసాదతులసి నారువోశున్నది । వేవేలుపాతకాలెల్ల విదళించుమనుచు ॥

చ॥ చింతల నీమూర్తులు శిలాశాసనాలైనవి । పంతముతో గొలి చిట్టె బ్రదుకమని ।
బంతినే నీనామములు ప్రతిధ్వనులై వున్నవి । దొంతలై నభవముల తుదగనుమనుచు ॥

చ॥ అందరికి నీసేవలు హస్తగతాలై వున్నవి । బందె దీర నీకు మ్రొక్కి బ్రదుకమని ।
అందపుశ్రీవేంకటేశ అంతరాత్మపై వున్నాడ- ।వెందు చూచిన విజ్ఞాన మింద కొండో యనుచు ॥